రెండ్రోజుల పాటు ఉచిత ప్లాస్టిక్ సర్జరీ పరీక్షలు

కంటోన్మెంట్, జనవరి 10: ఓల్డ్ మల్లేపల్లి సీతారాంబాగ్‌లోని లయన్స్ క్లబ్ దవాఖానలో ఈనెల 17, 18 తేదీల్లో ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు రాంకీ ఫౌండేషన్ చైర్మన్ మువ్వా రాంరెడ్డి, లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గ్రీన్ ల్యాండ్ ప్రతినిధి విద్యాభూషణ్, పర వస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సెక్రటరీ సందీప్ హరి సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సమాజంలో గ్రహణం మొర్రి, గ్రహణం అంగులీకం, కాలిన గాయాలతో బాధ పడేవారికి, చేతులు, వాటి వేళ్లు, గొంతు అతుక్కొని ఉన్న వారికి ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించడానికి ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్లాస్టిక్ సర్జరీ అవసరాలను అంచనా వేసేందుకు ఈ నెల 17, 18 తేదీల్లో స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చీలిక పెదవి, క్రానియోఫేషియల్ అనోమలీస్, పుట్టుకతో వచ్చే చేతి వైకల్యాలు, ప్రసూతి బ్రాచియల్ ప్లెక్సస్ గాయం, పోస్ట్-బర్న్, పోస్ట్-ట్రామా వైకల్యాలు, వాస్కులర్ అనోమలీస్, 12-14 ఏండ్ల వయస్సు గల పిల్లలను ప్రభావితం చేసే ఇతర వైకల్యాల గురించి ఈ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 16వ తేదీలోపు స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు 10 రోజుల పాటు శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. సర్జరీ చేయించుకోవాలనుకునే వారు 9908630301, 9848241640 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ప్లేస్‌మెంట్ లీడర్‌షిప్ అవార్డ్స్ ప్రదానం

కాచిగూడ, జనవరి 10 : మార్కెట్‌లో ప్రతిభను బట్టి ప్లేస్‌మెంట్ అవకాశాలు ఉన్నాయని తెలంగాణ ప్లేస్‌మెంట్ లీడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీముద్దీన్ అన్నారు. తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ లీడర్స్ అసోసియేషన్ సమ్మిట్-2025 శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న టీపీఓలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశేష ప్రతిభ కనబర్చిన టీపీఓలను ప్లేస్‌మెంట్ లీడర్‌షిప్ అవార్డ్స్-2025తో ఘనంగా సత్కరించారు.

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

● మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, జనవరి 10 : సీఎం సహాయ నిధి నిరుపేదలకు అండగా నిలుస్తున్నదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్కేపురం డివిజన్‌లోని ఐదుగురికి మంజూరైన చెక్కులను శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం సహాయనిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సీఎంఆర్ఎఫ్ అందజేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవిందశర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, శ్రీనివాస్ ముదిరాజ్, సాజీద్, శ్రీనివాస్, వెంకటేశ్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు ఊర్మిళారెడ్డి, రమేశ్, దీపు, జయమ్మ, ప్రేమల తదితరులున్నారు.

మున్సిపల్ సమావేశం బహిష్కరణ

మేడ్చల్ కలెక్టరేట్ : తీర్మానించిన పనులకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ పాలకవర్గం సమావేశాన్ని బహిష్కరించింది. కమిషనర్ నిధులు ఇవ్వడానికి నిరాకరించడంతో శుక్రవారం చైర్‌పర్సన్ ప్రణీతశ్రీకాంత్ గౌడ్, సభ్యులు నిరసన తెలిపారు. అక్టోబర్‌లో జరిగిన సమావేశంలో 1 నుంచి 18 వార్డులకు మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి వార్డుకు రూ.30 లక్షల చొప్పున మొత్తం రూ.5.4 కోట్లు అభివృద్ధి పనులకు కేటాయిస్తూ తీర్మానం చేశారు. నిధులు లేవని మున్సిపాలిటీ కమిషనర్ నాగమణి మంజూరు చేసేందుకు నిరాకరించారు. దాంతో చైర్‌పర్సన్‌తో సహాసభ్యులు సమావేశాన్ని బహిష్కరించి, నిరసన తెలిపారు. వేరే మున్సిపాలిటీల్లో ఈ పరిస్థితి లేదని, ఇక్కడ కావాలనే నిధులు మంజూరు చేయకుండా సాకులు చెపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విలీనమైన గ్రామాల్లో నిధులు కేటాయిస్తూ తమకు ఇవ్వకపోవడమేమిటని ప్రశ్నించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కాగా ఈ విషయమైన కమిషనర్ నాగమణి మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకే నిధులు ఇవ్వడం లేదని చెప్పారు. మున్సిపాలిటీ నిర్వహణ, వేతనాల మేరకు ఖజానాలో నిధులు ఉన్నాయని, అదనంగా నిధులు మంజూరుకు అవకాశం లేదన్నారు. ఇప్పటికే గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు రూ.10 కోట్లు ఇవ్వాల్సి ఉందని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, జనవరి 10 : విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సిరినగర్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సిరినగర్, ఆర్టీసీ కాలనీ, వాస్తు కాలనీ, ఎల్బీ నగర్ మజీద్ ఏరియా, ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ పరిసర ప్రాంతాలు, శివగంగ కాలనీ ఫీడర్ పరిధిలో శివగంగకాలనీ, శ్రీనివాస కాలనీ, శ్రీశంకర్ కాలనీ, భరత్‌నగర్, ఎన్టీఆర్‌నగర్ ఫేస్-3, రాజీవ్‌గాంధీనగర్, స్టేడియం ఫీడర్ పరిధిలో ప్రగతినగర్, ఎల్బీ నగర్ టెంపుల్ కాంప్లెక్స్, డీ-మార్ట్‌లైన్ దానాపురం, చిత్రలేఅవుట్ ఫీడర్ పరిధిలో చిత్రలే అవుట్, సిరినగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో, గ్రీన్‌హిల్స్ ఫీడర్ పరిధిలో గ్రీన్‌హిల్స్ కాలనీ, క్రిష్ణానగర్, ద్వారాకపురం, ఖిల్లా మైసమ్మ ఫీడర్ పరిధిలో ఎన్టీఆర్‌నగర్, గ్రీన్‌హిల్స్ కాలనీ రోడ్ నంబర్-4, హరిపురి ఫీడర్ పరిధిలో సరోజినీనగర్, న్యూ హరిపురి కాలనీ, హరిపురి కాలనీ, జనప్రియ గార్డెన్ పరిసర ప్రాంతాలు. హుడా సాయినగర్ ఫీడర్ పరిధిలో జడ్జస్ కాలనీ, విజయశ్రీ కాలనీ, వివేకానందనగర్, సహారా ఎస్టేట్, నేతాజీనగర్ పరిధిలో నేతాజీనగర్, త్యాగరాయనగర్, మాతాలక్ష్మినగర్,అంబేద్కర్‌నగర్, ఆర్కేపురం ఫీడర్ పరిధిలో ఇంద్రానగర్, సౌభాగ్యపురం,ఆర్కేపురం, టెలిఫోన్ కాలనీ ఏరియా, అదేవిధంగా ఎల్బీనగర్ ఫీడర్ పరిధిలో చంద్రపురి కాలనీ, సరస్వతీనగర్, సాయినాథ్‌కాలనీ, ఆగమయ్య కాలనీ, మల్లికార్జున్ నగర్, ఈశ్వరమ్మ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న కాచం సుష్మ తదితరులు

ఎల్బీనగర్, జనవరి 10 : తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ సత్యనగర్ కాలనీలో శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కాచం సుష్మ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంక్రాంతి పర్వదినం సందర్భంగా అన్ని ఇండ్లు ముత్యాల ముగ్గులు, రంగవళ్లులతో కళకళలాడాలని అన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు యాదగిరిరెడ్డి, బెస్ట్ సేవా సోసైటీ అధ్యక్షుడు బొక్క ఈశ్వరయ్య, సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శి కొడుమూరు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

ఘట్‌కేసర్ : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని జగద్గిరి గుట్ట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి రేణుక తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి అంకుషాపూర్‌లోని గురుకుల పాఠశాలలో 5 నుంచి 9వ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. జనన ధ్రువీకరణ, కులం, ఆదాయం, నివాసం, ఆధార్, ఫొటోలతో మీ సేవలో రూ.100 రుసుం చెల్లించి 2025 ఫిబ్రవరి 1 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 23న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం1 గంట వరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహింపబడుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ఆరంభ్-2కే 25 ముగింపు వేడుకలు

కాచిగూడ, జనవరి 10 : బర్కత్‌పుర అవంతి డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో ఆరంభ్-2కే 25 ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవంతి విద్యాసంస్థల చైర్మన్, ఏపీ మాజీ మంత్రి ఎం.శ్రీనివాస్‌రావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె.చంద్ర శేఖర్, నాగరాజు, అవంతి విద్యాసంస్థల అధ్యక్షురాలు జ్ఞానేశ్వరి, ఉపాధ్యక్షుడు సందీశ్, హెచ్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ వై.జయప్రద, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అప్పారావు, కళాశాల సెక్రటరీ సాయిరాం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు



జిల్లెలగూడ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జనవరి 10 : మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి జిల్లెలగూడ శ్రీవేంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. క్యూ లైన్‌లో ఉన్న భక్తులను అప్యాయంగా పలకరించారు. తుక్కుగూడ, మహేశ్వరం, జల్‌పల్లి, మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహన్, కార్పొరేటర్లు, సిద్దాల లావణ్య బీరప్ప, అర్కల భూపాల్‌రెడ్డి, అర్కల కామేశ్‌రెడ్డి, రమేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ స్కీమ్-24పై అవగాహన

చర్లపల్లి, జనవరి 10 : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కుషాయిగూడలోని మేడ్చల్ జిల్లా కోర్టు ఆవరణలో నల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం - 2024పై జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులతో కలిసి జిల్లాప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కిరణ్‌కుమార్ శిక్షణ తరగతులు, అవగాహన కల్పించారు. పిల్లలకు సంబంధించి పలు అంశాలపై చట్టాలకు లోబడి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇచ్చారు.

యువత సృజనాత్మకతను పెంచుకోవాలి

హయత్‌నగర్ డిగ్రీ కళాశాలలో అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళులర్పిస్తున్న సిబ్బంది

హయత్‌నగర్, జనవరి 10 : యువత సృజనాత్మకతను పెంచుకోవాలని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్‌బాబు సూచించారు. శుక్రవారం సంక్రాంతి పండుగ, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక, తెలుగు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంప్రదాయ వస్త్రధారణ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంస్కృతిక కార్యక్రమాలతో యువతలో సృజనాత్మకత, పండగల పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. యువ జనోత్సవ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకుని కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ బకరం నరసింహం మాట్లాడుతూ.. అక్షర క్షిపణి అలిశెట్టి ప్రభాకర్ తన కవితలతో తెలుగు జాతిని జాగృతం చేశాడని కొనియాడారు.

కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యాదగిరిరెడ్డి, శారదాదేవి, అపర్ణ చతుర్వేది, పీడీ అనిత, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ జంగారెడ్డి

కందుకూరు, జనవరి 10 : యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. కందుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న కేకేఆర్ క్రికెట్ ప్రిమియర్ లీగ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువకులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. క్రీడాపోటీ లతో స్నేహ సంబంధాలు పెరుగుతాయన్నారు. గ్రామీణ క్రీడాకారులకు ప్రొత్సాహం లేక ఆటలకు దూరం అవుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు,సురుసాని వీరారెడ్డి, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, ప్రశాంత్‌కుమార్, ఎగ్గిడి జగదీశ్, పాముల శ్రీశైలం, ఖాజామొయినోద్దిన్, ఉదయ్ ముదిరాజ్, అనిల్‌రెడ్డి, రాజశేఖర్, వెంకట్, సచిన్, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆర్కేపురం,జనవరి 10: సంక్రాంతి పండుగ మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని నారాయణ పాఠశాల ఏజీఎం హేమాంబర్ అన్నారు. శుక్రవారం చింతలకుంట నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించా రు. తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి సందడి చేశారు. రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. బోగి మంటల చుట్టూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. హరిదాసు వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ ఆర్ఐ రవిప్రసాద్, కోఆర్డినేటర్ గాయత్రి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరిదేవి, ఏఓ ఫణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వివిధ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ

కందుకూరు, జనవరి 10 : టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎంఈఓ నరసింహ శుక్రవారం కందుకూరులో ఆవిష్కరించారు. డైరీలో విద్యారంగ సమాచారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్, కార్యదర్శి భువనేశ్వరి, హెచ్ఎం కవిత, మండలాధ్యక్షుడు రవి, ప్రధానకార్యదర్శి డాక్టర్ బుగ్గరాములు, సంఘం నాయకులు ఈశ్వర్‌కుమార్, నజీర్, జంగయ్య, యాదయ్య, చెన్నయ్య, మహేశ్, దినేశ్, వెంకటాచారి, లక్ష్మణ్‌నాయక్, కాంచన, మల్లేశ్వరి, జ్యోతి, శారద పాల్గొన్నారు.

విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో..

చంపాపేట, జనవరి 10: విశ్వకర్మ మనుమయ సంఘం చంపాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం కర్మన్‌ఘాట్‌లో ఆవిష్కరించారు.

సంఘం చంపాపేట డివిజన్ అధ్యక్షుడు నారోజు రాఘవేంద్రాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మండలోజు సత్యనారాయణాచారి, సత్యంచారి(బీఆర్ఎస్) రాపల్లి క్రిష్ణమాచారి, కాసోజు బాలీశ్వరాచారి, ప్రభాకర్‌చారి, రామచంద్రాచారి, యాదగిరిచారి వెంకటేశ్‌చారి, రాజుచారి, విష్ణుచారి, వీరాచారి, శివశంకర్‌చారి, సుదర్శనాచారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

రామంతాపూర్, జనవరి 10 : రామంతాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో శుక్రవారం రూ.15 లక్షల వ్యయంతో కూడిన యూజీడీ పైపులైన్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని డివిజన్లు అభివృద్ధి అయినపుడే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కుమారస్వామి, నారాయణదాసు, అంజయ్య, రవి, కృష్ణమూర్తి, వెంకట్రావు, లింగం, సుధాకర్, నాగేశ్, రాంబ్రహ్మం, కాలనీ అధ్యక్షుడు దండు సంతోష్, పాశం బాల్‌రాజు, ప్రవీణ్‌యాదవ్, అజ్మత్ పాష పాల్గొన్నారు.

స్పోర్ట్ స్ఫియాస్టా ఒలింపిక్ టోర్నీ

ఉప్పల్ : నాచారంలోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్‌స్కూల్‌లో స్పోర్ట్స్ ఫియాస్టా ఒలింపిక్ టోర్నీ నిర్వహించారు. అథ్లెటిక్ ఈవెంట్లు, సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజకీయ, సామాజిక కార్యకర్త అరుణ బహుగుణ, వ్యాపారవేత్త రామ్మోహన్, అర్జున అవార్డు గ్రహీత జీవంజీ దీప్తి, జాతీయ అథ్లెటిక్స్ కోచ్ రమేశ్ నాగపురి విచ్చేశారు. కార్యక్రమంలో చైర్మన్ నవనీత రావు, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్‌కుమార్, కోర్ హెడ్ ఆపరేషన్స్ కిశోర్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుమా మీనన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

కాచిగూడ : రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(60) శుక్రవారం ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతోనే ప్రమాదాలు

దిల్‌సుఖ్‌నగర్‌లో ఆటోడ్రైవర్లకు రోడ్డు నియమాలపై అవగాహనను కల్పిస్తున్న మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, ఎస్ఐ రాము

మలక్‌పేట, జనవరి 10 : ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలతోనే దేశంలో ప్రతియేటా లక్షలాధిమంది రోడ్డు ప్రమాదాల బారినపడుతున్నారని మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ట్రాఫిక్ సీఐ దిల్‌సుఖ్‌నగర్‌లో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, మోటార్ వెహికిల్ యాక్ట్ 1988, 2019లపై అవగాహన కల్పించారు. సురక్షిత ప్రయాణాలకోసం ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. వేగంకన్నా ప్రాణం మిన్న అని తెలుసుకోవాలన్నారు. ఇటీవల మైనర్లు వాహనాలు నడుపుతున్నారని, ఇది చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని, ఆటోడ్రైవర్లు సెల్‌ఫోన్లలో సంభాషిస్తూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో మలక్‌పేట ట్రాఫిక్ ఎస్ఐ రాము, సిబ్బంది, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ యాకుత్‌పురా మహిళా కమిటీ

నూతన కమిటీ ఎన్నికలో పాల్గొన్న రవిమాదిగ, సుజాత తదితరులు

సైదాబాద్, జనవరి 10 : ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న నిర్వహించే 'లక్ష డప్పులు- వేయి గొంతులు' కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ యాకుత్‌పురా నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డిపాక రవి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి సూరారం సుజాత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళా కమిటీ యాకుత్‌పురా డివిజన్ ఇన్‌చార్జిగా జంగమ్మను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేసి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్లమ్మ, యాదమ్మ, మాదవి, రాధిక, స్వాతి, అనిత, అంజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'డిటెక్టివ్ నవలలు' ఆవిష్కరణ

రవీంద్రభారతి, జనవరి10 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలో ప్రముఖ రచయిత ఏవీ మోహన్రావ్ రచించిన డిటెక్టివ్ నవలలు ఆవిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి వక్తలుగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, ప్రముఖ సాహితీవేత్త వోలేటి పార్వతీశం, రాజారామ మోహనరావు, సీహెచ్ శివప్రసాద్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ కార్యదర్శి ముద్దాళి రఘురామ్, డా.ఆర్. ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 10 : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులోని అన్నమయ్య కాలనీలో మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.35 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను చైర్‌పర్సన్ కౌకుట్ల చంద్రారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు హరిబాబు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

సేవ చేయడంలోనే ఆనందం

జవహర్‌నగర్, జనవరి 10: సేవ చేయడంలోనే ఆనందం ఉంటుందని మెర్సి హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కెరోలిన్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు బొమ్మలు, వాటర్ బాటిళ్లను ఆమె పంపిణీ చేశారు. మానసిక విద్యార్థులకు మనోధైర్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ శోభ మాట్లాడుతూ.. మానసిక విద్యార్థులు ఎదగడానికి ప్రభుత్వం సహకారం అందిస్తున్నదన్నారు. హెచ్ఎం నరేందర్, ఉపాధ్యాయురాలు పావని, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త!

వెంకటయ్య, కీసర సీఐ

కీసర, జనవరి 10 : సంక్రాంతికి ఊర్లకు వెళ్తున్న ప్రజలంతా తమ ఇంటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని కీసర సీఐ వెంకటయ్య తెలిపారు. రాచకొండ కమిషనరేట్ ఆదేశాల మేరకు దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదేశాలు సీఐ జారీచేశారు. సీఐ మాట్లాడుతూ.. ఇంట్లోని విలువైన వస్తువులు, నగదు, బంగారంను బ్యాంక్ లాకర్‌లో దాచుకోవాలన్నారు. బీరువా తాళాలు బీరువా పైన కాని బట్టల కింద పెట్టవద్దని, వాహనాలను ఇంట్లోనే పార్క్ చేసి తాళం చెవులను వెంట తీసుకెళ్లాలని సూచించారు. తలుపులకు సెంటర్ లాక్ వేసి బయట గొళ్లెం పెట్టవద్దని, నాసిరకం తాళాలు వాడరాదని, తాళాలు కనబడకుండా కర్టెన్ వేయాలని సూచించారు. ఇంటి తలుపుల ఎదుట చెప్పులు ఉంచి వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. మీరు ఊరు వెళ్తున్నట్లు పేపర్‌బాయ్, పాలుపోసే